వేకాటలో సర్వం కోల్పోయిన వాడిలా ఉసూరుమంటూ వచ్చి కుర్చీలో కూలబడ్డాడు జయరాం. అతని వాలకం చూడగానే వెంక(టావ్ గుండె ఝల్లుమంది చదువుతున్న పుస్తకం పక్కన పడేసి ఆతృతగా అడిగాడు.

"అదేమిటి గురూ అలా ఐపోయావ్, వెళ్లిన పనే మయింది?" నాలుగుసార్లుఅడిగినా జయరాం మాట్లాడ లేదు. ఐదోసారి" చెప్పకపోతే నీ '(పేమ' మీదొట్టు...!"

అన్నాక అప్పుడు చెప్పాడు జయరాం నీరసంగా.

''వెళ్లినపని మళ్లీ మొదటి కొచ్చిందిరా..!''

''అంటే ఆమె పజిల్ కి నీ 'కీ' సొల్యూషన్ తప్పా..?''

"ఉహూ, కరక్టే కానీ ఆవిడ మరో షరతు పెట్టింది....!"

"మరో షరతా...! మైగాడ్...మైగాడ్...!" అంటూ గుండెలు బాదుకున్నాడు వెంక(టావ్.

"అవును. ఆ షరతు విని నేను పదహారు సార్లన్నాను 'మైగాడ్', 'మైగాడ్' అని. అయినా ఆమె కరగలేదు. ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ టెస్టంది. ఫోటో తెచ్చి తీరాలంది."

"ఫోటోనా...? ఎవరిదీ...??" విస్మయంగా అడిగాడు వెంక(టావ్. మి(తుడి వంక బేలగా చూస్తూ చెప్పాడు జయరాం, ఆ ఫోటో ఎవరిదో...! వింటూనే అతను కెవ్వున కేకపెట్టాడు. ఆ తరువాత నిస్సత్తువగా కూలబడిపోతూ "గురూ...ఇక ఆశ వదిలేసుకో...! నీ కోరిక తీరడం అసంభవం" అన్నాడు.

''అవును! ఇక నేను 'మందు కొట్టి భుజం మీద శాలువా కప్పేసుకోవడమే సంభవం....' జవాబిచ్చాడు జయరాం. మరోసారి "మైగాడ్.. మైగాడ్..!" అంటూ గొణుక్కున్నాడు వెంక(టావ్.

ఓ అరగంట సేపు వేడివేడి నిట్టూర్పులూ ..సిగరెట్ పొగల మేఘాల మధ్యగా కాలం భారంగా (పవహించింది. సరిగ్గా అరగంట తర్వాత..!

''యురేకా..!'' అంటూ అరిచి, లేచి నిలబడ్డాడు వెంక(టావ్.

''సురేఖా...? ఏది? ఏది సురేఖ?'' ఇంగారుగా జయరాం చుట్టూ చూశాడు.

''సురేఖ కాదురా నాయనా! యురేకా..!''



# మల్లాది వెంకటకృష్ణమూర్తి

అన్నాను.

''యురేకా' నా....? ఆవిడెవరు..??''

''ఐడియా...! అద్భుతమైన ఐడియా...!''

ఆ మాట వినగానే జయరాం కళ్ళలో కొంచెం కాంతి కనబడింది.

''ఐడియానా...అయితే చెప్ప...చెప్ప!'' అన్నాడు ఆతృతగా.

''ఇలా చెప్తే బావోదు...బృందావన్ రెస్టారెంట్లో పలావ్ తింటూ చెప్పకుంటే బావుంటుంది'' జయరాం మొహంలో మొహం పెట్టి చెప్పాడు వెంక(టావ్. గబగబా జేబులు తడుముకుని "ఆల్ రైట్... పద'' అన్నాడు జయరాం.

*** *** ***

"నాలుగైదు ఫోన్లు చెయ్యాలి. ఓ టెన్ ఇలాపడేయ్'' అన్నాడు వెంక(టావ్ మిఠాయి కిళ్ళీ నములుతూ.

"నాలుగైదు ఫోన్లు చేసి అడిగేస్తే ఇచ్చేస్తారా..!?''

''ష్...! చరి(తడక్కూడదు. చెప్పినట్టు చేయాలి."

జయరాం తన జేబులోంచి మిగిలిన కాయితాలు తీసి లెక్కపెట్టాడు. ఎనిమిది రూపాయలున్నాయి...''ఈ ఎనిమిదే మిగిలాయ్‌రా, ఐతీసుకో'' అన్నాడు జాలిగా.

"అబ్బే...చాలవ్" అంటూ ఆ ఎనిమిదీ లాక్కుని 'జనం' లో కల్సిపోయాడు. జయరాం అతనికోసం ఎదురుచూస్తూ అక్కడే అరగంట నిలబడ్డాడు. అరగంట తర్వాత వెలిగిపోతున్న మొహంతో (పత్యక్షమయ్యాడు వెంక(టావ్.

''గురువుగారు ఇంట్లోలేరు, కానీ ఎక్కడున్నారో తెలిసిపోయింది. దానికి తగ్గ (బహ్మాండమైన ప్లాన్ కూడా దొరికేసింది'' అంటూ జయరాంకి దగ్గరగా జరిగి చెవిలో చెప్పాడు రహస్యంగా.

''వెధవా..! వెధవ ప్లాన్లూ నువ్వూ! అసలే నెలాఖరు, డబ్బెక్కడిదీ..? ఉన్నదంతా పలావ్ తినేశావ్ గదరా!''

''డోన్ట్ వ(రీ (బదర్... నీ వాచీ, ఉంగరం "సేఠ్ దగా చంద్'', దగ్గర అట్టే పెడితే మన ప్లాన్ సక్సెస్ అయ్యాక సురేఖతో నీ పెళ్ళికి ముందే తెచ్చేసుకోవచ్చు!" భరోసా ఇచ్చాడు వెంక(టావ్.

వాలిపోయివున్న 'జయరాం' మొహంలో, కొండంత కళ (పవేశించింది.

**** **** ***

బైనాక్యులర్స్‌తో 'నాగార్జునసాగర్' వైపు నుంచి హైదరాబాద్ వైపువచ్చే (పతి కారు నెంబర్‌నీ దూరంనుంచే గమనిస్తున్నారు మి(తులిద్దరూ. శీతాకాలం, అందులోనూ అమావాస్య రోజులు కావడాన్న తొమ్మిది గంటలకే బాగా చీకటిగావుంది. హైదరాబాద్‌కి-నాగార్జునసాగర్‌కి మధ్యలో రోడ్డు పక్క, చెట్లవెనుక, చలికి వణుకుతూ కాపలా కాస్తున్నారు వాళ్లు.

"నీకు బాగా తెలుసునా ఆ కారు నెంబరు...!" అనుమానంగా అడిగాడు.

"ఖచ్చితంగా తెలుసుగురూ! వాళ్ళింకా నాగార్జునసాగర్‌లోనేవున్నారనీ తెలుసు. కొద్ది సేపట్లో ఇటు వస్తారనీ తెలుసు!" అంటూ పదో సిగరెట్ వెలిగించాడు వెంక(టావ్. హైదరాబాద్ నుంచి మిగతా ఊళ్ళకుపోయే మార్గాల కంటే 'సాగర్' వైపు వెళ్ళేమార్గంలో (టాఫిక్ కొంచెం తక్కువ.

"రెండు కార్లొస్తున్నాయ్ ఈ సారి", చెప్పాడు జయరాం.

"రెండేసీ మూడేసీ వస్తే కష్టం గురూ.." భయంగా అన్నాడు వెంక(టావ్. జయరాం దిగులు పడిపోయాడు. ''మన ప్లాన్ ఫెయిల్యూరేనంటావా...?'' బైనాక్యులర్స్‌లోంచి దృష్టి మరల్చకుండా "దైవాధీనం" అన్నాడు వెంక(టావ్.

ఆ రెండు కార్లూ వాళ్లని దాటుకుపోయ్యాయి. వారికి కావలసిన 'కారు' అందులో లేదు! భారంగా నిట్టూర్చాడు వెంక(టావ్. ఆ 'కారు' లోనే వెళ్లారు నాగార్జున సాగర్‌కి అని చెప్పాడు.

మరో అరగంటలోగా నాలుగైదు కార్లూ, లారీలు, బస్‌లూ వాళ్ళని దాటుకుపోయాయి వేగంగా.

బైనాక్యులర్స్ లోంచి చూస్తున్న వెంక(టావ్ మరో ఐదునిమిషాలకి ఎగిరి గంతేశాడు..."గుర్తూవచ్చేస్తోంది. కమాన్ క్విక్..!''


సంస్కృతాంధ్రాల సమ్మి(శితమూర్తి
ఇం(ద్రగంటి (శీకాంతశర్మ
(అ) ద్వితీయ ధారావాహిక
తాళపత్ర (గంథాలు శోధించి రాస్తున్న
బ్లడ్ (ఫీజింగ్ సీరియల్
శవ పూజ

రోడ్డు పక్క అందుబాటులో ఉంచుకున్న ఒక పెద్ద బండరాయిని రోడ్డుమీదకి దొర్లించి, చేతుల్లో ఆయుధాలతో ఇద్దరూ మరో పక్క నిలబడ్డారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అటు ఏ వాహనమూ రావడం లేదు...!

మరో కొద్ది క్షణాల్లో బాగా దగ్గరికి వచ్చేసి 'ప్రీమియర్ పద్మిని' కీచుమని శబ్దం చేస్తూ ఆగిపోయింది వాళ్ల ముందు. 'జయరాం' మెరుపులా ఫ్రంట్ డోర్ దగ్గరకి జంప్‌చేసి డోర్ తెరిచాడు.

డ్రైవింగ్ సీట్లోని వ్యక్తి బెదిరిపోయాడు. వెనక సీట్లో ఎవరూ లేరు...!'

"దయచేసి ఒకసారి బయటకు రండి. తొందరపాటుపనులేవీ చెయ్యొద్దు..!"అన్నాడు 'జయరాం' కత్తి గురిపెడుతూ.

ఆ వ్యక్తి కారులోంచి దిగి నిలబడ్డాడు భయం భయంగా.

"ఏమిటది..." అంటూండగా వెంకట్రావ్ చకచకా రెండు మూడుసార్లు షూట్ చేశాడు.

"థాంక్స్...! మీరిక వెళ్లిపోవచ్చు..క్విక్, జల్దీ, తొందరగా...!" ఇంగారు పెట్టేశారు మిత్రులిద్దరూ. ఆ వ్యక్తి వాళ్ల చెప్పిందాని కన్నా వేగంగా అక్కడ్నించి మాయమై పోయాడు కారులో..!

దూరంగా కనుపిస్తున్న రెండు జతల హెడ్ లైట్లని చూసి, బండరాయిని రోడ్ ప్రక్కకి దొర్లించేసి వాళ్ళు కూడా చెట్లవెనుక మాయమైపోయారు.

రోడ్ మళ్లీ నిర్మానుష్యం కాగానే వాళ్ళు చెట్ల వెనుక దాచిన మోటార్ సైకిల్ వేగంగా హైదరాబాద్ వైపు దారి తీసింది విజయ గీతం పాడుకుంటూ!

*** *** ***

"ఉయార్ లక్కీ... ఫోటోలు బాగా వచ్చాయ్" అన్నాడు వెంకట్రావ్ వాటిని జయరాం చేతికిస్తూ, దగ్గరుండి ప్రింట్స్ వేయించుకొచ్చాడతను.

జయరాం ఛాతీ నాలుగంగుళాలు పెరిగింది, ఆనందం పట్టలేక వెంకట్రావ్‌ని కౌగిలించుకుని గిరగిరా త్రిప్పి వదిలాడు.

"గుడ్! నన్ను పైకెత్తి గిరగిరా తిప్పినప్పుడు కనిపించింది...!"

"అయితే నన్ను కూడా నువ్వు పైకెత్తి గిరగిరా తిప్పు...!" ఇంగారు పడ్డాడు జయరాం, "అమ్మో...నిన్నే...అదుగో స్టూల్ వేసుకుని చూడు", జయరాం స్టూల్‌ని పిట్ట గోడదగ్గరికి లాక్కుని చూశాడు. వాళ్ల 'రూం' గల వాళ్ళమ్మాయి సురేఖ టీ తాగుతూ పుస్తకం చదువుకుంటోంది అక్కడ. జయరాం ఆనందం పట్టలేక "యా...!" అన్నాడు. సురేఖ తలతిప్పి చూసింది. కుడి చేతి నాలుగువేళ్లూ మడిచి బొటన వేలు తెరిచి 'థంప్స్ అప్' చేసి చూపించాడతను. అంతే.సురేఖ చదువుతున్న పుస్తకం అక్కడ పడేసి రెండు డాబాలకీ మధ్యనున్న తలుపు తెరుచుకుని వేగంగా వచ్చేసింది. "ఏదీ ఫోటో తెచ్చేవా..?" అడిగింది ఆత్రుతగా.

సినిమా హీరోలా ఓ స్టైల్ ఇచ్చి జేబులోంచి ఒక కవరుతీసి చూపించాడు 'జయరాం'.

"ఇంకే షరతులూ పెట్టనంటేనే ఇవ్వు గురూ" సలహా ఇచ్చాడు వెంకట్రావ్. సురేఖ అతని వంక ఉరిమి చూసి ఆ కవరు లాక్కోబోయింది.

"ఆగాగు. సురేఖా! మావాడు చెప్పిందీ రైటే కదా..?" అన్నాడు జయరాం.

"ఇదే ఆఖరు షరతని మొన్నే చెప్పేను కదా?" సురేఖ కసురుకుంది.

"అయితే నామీదొట్టేనా...?"

"ఒట్టే...!"

"నీ మీదొట్టేనా...?"

"ఒట్టే...!"

కవరు ఆమె చేతికిచ్చాడు జయరాం.

పట్టరాని ఉత్సుకతతో కవరు తెరిచి, ఫోటోలు చూసిన సురేఖ కెవ్వుమని అరిచింది. వెంకట్రావు, జయరాం మొహాలు చూసుకున్నారు, వాళ్ళ గుండెలు 'దడ దడ' లాడసాగాయ్...!

"ఏ...ఏ...ఏమయ్యింది..?"అన్నాడు జయరాం భయంగా.

"నీ మొహమయ్యింది...? ఈ ఫోటోలు మన కాలేజీ పక్క రోడ్‌లోని 'గీతానర్సింగ్ హోం' డాక్టర్‌వి" అంటూ వాటిని అతని మొహాన్నేసి కొట్టింది.

జయరాం మొహం తెల్లగా పాలిపోయింది.

"ఇదే లాస్ట్ ఛాన్స్ నీకు, ఇంకొక్క రోజే టైం" అంటూ వెళ్లిపోయింది సురేఖ. జయరాం పళ్ళుకొరుకుతూ వెంకట్రావ్ వైపు చూశాడు. సీలింగ్ వైపు చూస్తూ సీరియస్‌గా ఆలోచించేస్తున్న వెంకట్రావ్ ఉలిక్కి పడి... ఇదే లాస్ట్ ఛాన్స్‌గురూ బ్రహ్మాండ.....!"

"అవును ఇదే లాస్ట్ ఛాన్స్, ఫెయిలయితే, తిన్న పలావులూ, కాల్చిన సిగరెట్లూ... అన్నీ కక్కుకుని ఛస్తావ్..." అన్నాడు జయరాం కసిగా.

**** *** ***

ఇంటినుంచి హాస్పిటల్‌కి బయలుదేర బోతున్న డాక్టర్‌గారు వాళ్ళిద్దర్నీ చూసి మళ్లీ లోపలకి నడిచారు.

ఆయన వెనకే రూంలోకి అడుగు పెట్టిన వాళ్ళిద్దరూ ఛటుక్కున తలుపులు మూసేసి, అమాంతం ఆయన కాళ్ళమీద పడిపోయారు..

"ఇదేమిటీ...? లేవండి లేవండి..!" అన్నారు డాక్టర్‌గారు.

"మీరు మమ్మల్ని క్షమిస్తేగాని లేవం..!" ఖచ్చితంగా చెప్పారు వాళ్లు. డాక్టర్‌గారి భృకుటి ముడిపడింది. "ప్రాణ, విత్త, మాన భంగాలేమీ కాకపోతే క్షమిస్తాను" అన్నారు ఏదో ఆలోచిస్తూ. నెమ్మదిగా లేచి నిలబడ్డారు వాళ్ళు...నసుగుతూ...నాన్చుతూ.. పంతుల ప్రకారం మొదటినుంచీ జరిగిందంతా చెప్పసాగారు.

పూర్తయ్యేసరికి పొట్ట చెక్కలయ్యేలా నవ్వొచ్చిందాయనకి. ఒక నిమిషం తర్వాత చెప్పసాగారు..!"ఆరోజు, నేనూ మల్లాది గారూ సాగర్ వెళ్లిన మాట నిజమే. కానీ నేనొక డాక్టర్‌ని కలుసుకోవాల్సిన పనుండి ఆగిపోయాను. 'మల్లాది' గారు తన కారు నాకు వదిలి, మరో స్నేహితుడి కార్లో నాకంటే ముందే హైదరాబాద్ వచ్చేశారు. నా పనై పోయాక మల్లాదిగారి కారు డ్రైవ్ చేసుకుంటూ నేనొచ్చేను. ఆయన కారులో నన్నుచూసి నేనే ఆయన అనుకుని నన్ను 'ఫోటో' తీసుకున్నారన్న మాట...! బైదిబై ఫోటోలు బాగా వచ్చాయా..? కలరా ? బ్లాక్ అండ్ వైటా..?" అడిగారాయన. మిత్రులిద్దరి మొహాలూ సిగ్గుతో వాలిపోయాయ్. ఫోటోలున్న కవరు ఆయన చేతి కిచ్చారు మౌనంగా..! చూసి ఆయన హఠాత్తుగా అడిగారు.

"ఇరువైపుల పెద్ద వాళ్ళకీ అంగీకారమేనా మీ పెళ్లి...?"

"అంతా ఓకే సార్. ఆ అమ్మాయే షరతులతో ప్రాణం తీస్తోంది."

"అయితే మీ పెళ్లి చేసే పూచీ నాది. ఎలాగంటే మల్లాది వెంకటకృష్ణమూర్తి గారు నా ఫ్రెండే కదా? ఈ విషయం మీ సురేఖతో నేనే స్వయంగా చెబుతాను, ఫోటోయేం ఖర్మ, స్వయంగా ఆయనే వచ్చి మిమ్మల్ని ఆశీర్వదిస్తారు!" ఈసారి 'జయరాం' ఢబ్!

—జె.ఎస్.వి. ప్రసాద్

## ఆరుద్ర 'దక్షిణ వేదం'



తిరుక్కురళ్'కు తెలుగు గీత

విరహాన వేడినిట్టూర్పులు

తలచుకొన్నచాలు తనివి తీరునుకాన
కల్లు కన్నమిన్న కామమగును

చెలిని తలచుకొన్న చింత తీరునుగాన
కామమెట్టిదైన ఘనము కాదె.

తుమ్ము వచ్చి నను తొలిరాకున్నది
చెలుదు తలువదలని తలచలేదా?

చెలుని మనసులోన నిలుపుకొంటిని, యటె
చెలుదు నన్ను కూడ నిలుపు కొనెనె?
తన మనస్సు నందు తావీయడే నాకు
చెలుదు మదిని జొచ్చె సిగ్గులేదా?

తొలి కలయిక దలచ నిలిచేను ప్రాణాలు
అటులగాక బ్రదుకు టెటుల చెపుము!






ఉత్కంఠభరితపు యండమూరి
తాజా సీరియల్
(ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక)కి
పాఠకుల కోసం తయారవుతోంది!